RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 176 సోమవారం ఏప్రిల్ 21 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# రజతోత్సవ సభకు

# భారీగా తరలి వెళ్దాం

**-రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్దాం**

**-ప్రజలు కేసీఆర్ నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారు**

**-సిద్దిపేట పట్టణం లో కూలీ పనిచేసిన బిఆర్ఎస్ నాయకులు..**

**-బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల దారి ఖర్చులకు నిధుల సమీకరణ**





మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా: ఈనెల ఇరవై ఏడున జరిగే బీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని, సభకు వెళ్లేందుకు దారి ఖర్చులకు సిద్దిపేట వర్తక, వ్యాపారులు అందించిన సహకారం మరువలేనిదని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు సిద్దిపేట పట్టణంలోని నందిని శ్రీనివాస్ రైస్ మిల్లు లో, సిద్దిపేట ట్రాన్స్ పోర్ట్, ఎస్ఆర్ సీడ్స్, మచ్చ వేణుగోపాల్ రెడ్డి డైరీ ఫాం లో బీఆర్ఎస్ నాయకులు కూలీ పని చేశారు. ఈ సందర్భంగా వర్తక, వ్యాపారులు పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డికి నగదు అందించి రజతోత్సవ సభలకు తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎల్కతుర్తి రజతోత్సవ సభకు సిద్దిపేట నుండి భారీ సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు తరలి వెళ్లేందుకు సంసిద్ధమవుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పరిపాలన చేతకాక ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. పద్నాలుగు సంవత్సరాల ఉద్యమ చరిత్ర, పది సంవత్సరాల సుపరిపాలన అందించిన కేసీఆర్ ను మళ్లీ సీఎం గా చూడాలని ప్రజలు కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల ముందు ఫోర్ ట్వంటీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికలు అయిపోయాగానే మాట తప్పారని, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మహిళలకు రూ. ఇరవై ఐదు వందలు, స్కూటీలు, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ నాయకులు మోసం చేశారన్నారు. ఎల్కతుర్తి సభకు సిద్దిపేట నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్తున్నామన్నారు. అంతేకాకుండా యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రెండు వేల మందితో పాదయాత్రగా సభకు వెళ్తున్నామని, ఈ రజతోత్సవ సభల్లో తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నందిని శ్రీనివాస్ మిల్లు కూలీ పని లక్ష రూపాయలు, ఎస్ ఆర్ సీడ్స్ కూర శ్రీనివాస్ యాభై వేలు, మచ్చ వేణుగోపాల్ రెడ్డి ఐదు వేలు, సిద్దిపేట ట్రాన్స్పోర్ట్ రెండువేలు విరాళం గా ఇచ్చారు.

